# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. | 13 1921 | చందా సం॥ రు ౩.

సంచిక ౩౩. | కాకినాడ:—శనివారము, ఆగష్టు, ౧౩, ౧౯౨౧. | విడిసంచిక అ ౧.


## ఓమ్.

„సీ॥ ఎవ్వని కారుణ్య మెల్లభూతములకు
సుఖమును వృద్ధియు సొరిదిఁ జేయు
నెవ్వని శుభనామ మేప్రొద్దు నుడువంగ
సంసారబంధంబు సమసిపోవు
నెవ్వని చరితంబు హృదయంబుఁ జేర్పంగ
భయ మందె మృత్యువు పరువువెట్టు
నెవ్వని పాదంబు లెప్పుడు భక్తితో
సేవింప నైర్మల్యసిద్ధి గలుగుఁ

తే॥ దపసు లెవ్వని ధ్యానంబుఁ దగిలి యుండి
శాంతి తెరువుఁ గాంచి సుఖింతు రెపుడు
నట్టి శాంతి నికేతను నమృతమయుని
సచ్చిదానందు నాత్మలో సంస్తుతింతు."

———

## 'మోసెసు.'

——:౦౦:——

"మోసె" స్వదేశమును బొందుటకై పర్వతాగ్రమునకు బిలువబడి నపుడు ఆతడక్కడ నుండుచున్న పొదయందు "జెహోవా"ను దర్శించి నమస్కరించెనని చరిత్రవలన మనకు దెలియుచున్నది. నిజముగ నాతడు పొదకు నమస్కరింప లేదు. పొదలోనున్నడు నగు "జెహోవా"ను దర్శించెను. ఇది విగ్రహారాధనము గాదు; విశ్వారాధనము గాదు; చిత్తోన్మాదము గాదు; మతిభ్రమణము గాదు; హేతువాదముచే సాధిత మగునొక సత్యమును గాదు; ఇది కేవల యోగదర్శనము. నిజమగు యోగీశ్వరుని వలెనే యాతడాముందున్న పొదవంక జూచెను. తక్షణమే యాతని హృదయమునకును, నేత్రములకును నొక దివ్యకాంతి స్ఫురించెను. అపుడు సాధారణ మానవుల కగపడు నాముందుచున్న పొదయందే యాతనికి "జెహోవా"యొక్క దివ్యరూపము ప్రత్యక్షమయ్యెను. అది యొక భౌతిక స్వరూపమా? కాదు. చూచుటకును, తాకుటకును వీలగునొక యాకారమా? అదియును గాదు. "జెహోవా" యాత్మస్వరూపుడు. "మోసెసు" ముందున్న పొదయందాత్మస్వరూపుడగు నా పరమేశ్వరుడు ప్రజ్వలించుట చూచెను. ఆత్మ పరమాత్మను గనుగొనుటయే యోగదర్శనము. ఈ కాలమందట్టి దివ్యదృష్టిని బొందియేని, సాధించియేని ప్రకృతియందీశ్వరుని దర్శించువారరుదగుట యెంత శోచనీయము! (కేశవ చంద్రసేను.)

———

మీ శత్రువులను బ్రేమించుడి, మిమ్మును ద్వేషించు వారికి మేలుచేయుడి. మిమ్మును శపించు వారిని దీవించుడి, మిమ్మును నిందించు వారి కొరకు బ్రార్థించుడి, యితరులు మీకెట్లు చేయవలెనని మీరు

# వాక్యబలము—మార్టిను లూథరు.

—:o:—

వాక్యమునకు అమోఘమయిన శక్తి గలదు. దీర్ఘములయిన మహాత్మ్యపూర్ణ ప్రసంగములు కలిగింపజాలని మార్పును ఒకానొక సమయమునందు ఒక్క చిన్న వాక్యము కలిగించును. ఈ సత్యమునకు జగద్విఖ్యాత క్రైస్తవ మత సంస్కర్త యగు మార్టిన్ లూథరు యొక్క జీవన చరిత్రము ఒక ప్రబల దృష్టాంతమయి పరగుచున్నది.

మార్టినులూథరు జర్మనీ దేశస్థుడు. అతడు ఒక సామాన్య కుటుంబమున జన్మించెను. అతని తండ్రి కృషీవలుడు. అతని పితామహుడును సేద్యవృత్తిచే జీవించినవాడే. కాని తనవలె కర్షకవృత్తిచే జీవింపక తన కుమారుడు సకల విద్యాపారంగుడై యేదేని ఒక ఘనమైన ఉద్యోగమును చేయవలయునని అతని తండ్రియొక్క అభిమతమై యుండెను. లూథరు మేధాసంపన్నుడు. గుణశాలి. కార్యదీక్షయు ఉత్సాహమును గలవాడు. అందుచే పరీక్షలలో సులభముగా గడతేరి యిరువది రెండు సంవత్సరములు వచ్చుసరికి ఎమ్. ఏ. పట్టభద్రుడయ్యెను. అనంతరము న్యాయశాస్త్రమును నేర్చి సజనుతుడు న్యాయవాది కావలయునని జనకుడు ముచ్చటపడుచుండెను. కాని యీయాలోచన లూథరు యొక్క తలకెక్క లేదు. క్షణభంగురములయిన ఐహిక సౌఖ్యముల వైపునకు అతని మనస్సు పోవుటలేదు. మున్ను గౌతమబుద్ధుడు సర్వసంగ పరిత్యాగియై సత్యాన్వేషణము నిమిత్తము ఘోరారణ్యభూములకు నెట్లు వెడలియుండెనో అవ్విధముననే లూథరు ఇరువది రెండు సంవత్సరముల యౌవనమునందు ప్రపంచిక భోగవిముఖుడై ధర్మశిక్షణార్థము ఒక మఠమునందు ప్రవేశించెను. మఠమునందు జేరిన శిష్యులకు విధింపబడిన సకల నియమములను తూచాతప్పకుండ నతడు నెరవేర్చువాడు. తన భక్తి తత్పరత చేతను, తన నియమబద్ధమైన జీవితము చేతను మార్టిను లూథరు మఠములో నిష్ఠావంతుడని ఖ్యాతిని సంపాదించెను. లూథరెడల ఇతర శిష్యులు భయభక్తులు కలిగి వర్తించుచుండిరి. కాని యేమిఫలము? మఠమునందలి ధర్మశిక్షా~~విధా~~నమును ఎంత జాగరూకతతో ...నేమి? లూథరునకు మాత్రము మనస్సులో సంతోషము లేదు. అనిర్వచనీయమైన పరితాప మొక్కటి అతనిని అహర్నిశలు బాధించుచుండెను? హృదయము అంధకార బంధురమైయుండెను. ఏయుద్దేశముతో అతడు ప్రపంచిక సౌఖ్యముల రోసి మఠమున ప్రవేశించియుండెనో ఆ యుద్దేశము మాత్రము నెరవేర లేదు. నానావిధ కర్మల నాచరించుచు గానుగ యెద్దువలె కాలమును గడపుటయే గాని, అతనికి భగవంతుడు మాత్రము చిక్క లేదు. ఈశ్వరాన్వేషియై అతడు అరిస్టాటలు మున్నగు తత్వశాస్త్రజ్ఞుల గ్రంథముల పట్టుదలతో పఠించెను. ఈ పఠనము వలన అతని జ్ఞానము విస్తరించెను. భగవద్విషయముల గూర్చి చక్కగా విమర్శించి చెప్పగల పాండిత్యము అలవడెను. కాని కొఱత కొఱతగానే యుండెను. భగవంతుడు చిక్క లేదు.

జ్ఞానసంపన్నులగు సాధువు లిద్దరు లూథరునకు నెంతయో సాహాయ్యము చేసిరి. కాని వీరి మూలమున గూడ విశేష ప్రయోజనము కలుగలేదు. బైబిలు గ్రంథము మతస్థులకు నవశ్య పఠనీయగ్రంథము. మిగిలిన వారితోపాటు అతడు గూడ నీ గ్రంథరాజమును శ్రద్ధతో పఠియించెను. కాని మొదట ఈ పఠనము వలన లాభమే మాత్రమును కలుగలేదు. ఏలయన ఈ మఠమునందు బైబిలు చదివెడు పద్ధతి సహజమైనది గాక ఒకానొక సంప్రదాయమునకు బద్ధమైనదై యుండెను. బైబిలు లోని ప్రతి వాక్యమునకును ఈ సాధకమండలి చేసెడు వ్యాఖ్యానము తత్సంప్రదాయ సిద్ధాంతముల ననుసరించి నడచుచుండెను. తద్భిన్నముగా వ్యాఖ్య చేయుటకు నవకాశము లేదయ్యెను. స్వతంత్రాలోచనకు నిసుమంతయేని తావు కనుపింపదయ్యెను. ఎట్టులయిన నేమి, యెవ్విధమునను హృదయ వేదన తీరెడు నదుపాయము కనుపింపలేదు. మఠమునందలి కర్మకలాపము ప్రయోజనకారి కాలేదు. సాధువుల సహవాసము సాయము చేయలేదు. బైబిలు పఠనము ఉపయోగపడ లేదు. ఆత్మకు శాంతి లభింపలేదు. ఇట్లుండ ఒకనాడు అతడు తన స్వగ్రామమగు విటెనుబర్గునందు సెయింటు పాలు రోమనులకు వ్రాసిన లేఖను చదువుచుండెను. అందీ వాక్యము కనుపించెను. "న్యాయవంతులు విశ్వాసము వలన జీవించెదరు" ఈ

కార్యపరతంత్రత వలన ప్రయోజనము లేదని స్పష్టముగా గుర్తించెను. ఈశ్వరవిశ్వాసము ప్రధాన మైనదని తెలిసికొనెను. "నీశక్తి మీదనే నీవు ఆధారపడి యున్న లాభము లేదు. నీవు చేసెడు కార్యములను లెక్కపెట్టి భగవంతుడు నీకు మోక్షమును ప్రసాదించువాడుగాడు. ఆకార్యములని, యీ కార్యములని పరితపించుచు ఏల సర్వదా నీవు కాలము గడపెదవు. ముమ్ముందుగా ఈశ్వరవిశ్వాసమును సంపాదింపుము. సమస్త భారమును అతనిపై పెట్టుము. నీ జీవితమును అతనికి సమర్పింపుము." ఆవాక్య మీ మహోత్తర సందేశమును అతని కొసంగెను. ఆక్షణమునుండియు అతని జీవిత ధోరణియే మారిపోయెను. ఈశ్వర దాసుడై అతడు దాస్యవిముక్తు డయ్యెను. భయము తొలంగెను. హృదయము ఆనందరస భరితమయ్యెను. నూతన జీవనము లభించెను

మార్టిన్ లూథరు యొక్క యీ అనుభవము మత చరిత్రమునందు కేవలము క్రొత్తది గాదు. క్రైస్తవమత చారిత్రమునందు సుప్రసిద్ధ భక్తుడగు పాలు ఇట్టి అనుభవమును పొందినవాడే. లూథరునకు పూర్వము మేటి సంస్కర్తయై వాసిగాంచిన వెస్లీ యిట్టి అనుభవమును పొందినవాడే. బ్రాహ్మసమాజ చరిత్రలో మహర్షి దేవేంద్రనాథుని జీవిత మట్టి ఒక నిదర్శనమై యొప్పుచున్నది. ప్రతి సంప్రదాయము నందును ఇట్టి సాధుపుంగవు లనేకుల పేర్కొన వచ్చును.

ఏవో సాంప్రదాయిక విధాయక కృత్యముల సక్రమముగా నిర్వహించి లూథరు జీవిత పరమార్థమును సాధింపవలయునని చాలకాలము ప్రయత్నించెను. కాని ఇట్టి నీతిమార్గము ఆత్మశాంతిని ప్రసాదింపదయ్యెను. ఎట్లు ప్రసాదింప నేర్చును? నీతియొక్క దృష్టి యెప్పుడును వ్యక్తి వంకకే మరలియుండును. నీతివంతు డెప్పుడును తన కార్యములను తన బలమునే ముఖ్యముగా నెంచుకొను చుండును. సర్వదా భగవంతుని మీద ఆధారపడి యుండుమని చెప్పునది మతము. నీతియందు ఆత్మ ప్రధానము. మతమునందు పరమాత్మ ప్రధానము. నీతివంతుడు పూజనీయుడయి కేవలము సత్యమును న్యాయమును తన మనస్సున నిల్పికొని అలోకసామాన్యములగు మహా కార్యముల నతడు సాధించును. కాని అతడు సంపూర్ణ శాంతిని ఆనం యోజక మగునట్లు ఎంతటి శక్తి సంపన్నుడైనను ఈశ్వర సాహాయ్యము లేక నిరర్థక జన్ముడే యగుచున్నాడు. పరమేశ్వరుడు మహా గాయకుడు. వాద్యములబోలిన మన జీవితముల అతని హస్తములలో నిడిన, జగన్మోహన మైన మధుర గానమును అతడు వినిపింప గలడు. ఇవ్విధమున మార్టిన్ లూథరు ఆత్మార్పణము చేసి క్రైస్తవ ధర్మమునకును, తన్మూలమున మానవకోటికిని మహోపకారమును చేసిన వాడయ్యెను. ఈ ధన్యాత్ముని జీవితము మనకు మార్గదర్శక మగు గాక!

పా. న.

---

## వైశ్య సంఘము.

——.o.——

చెన్నపురి సౌందర్య మహలులో ౧౯౨౨ సం॥ ఆగస్టు ౩ వ తేదిని జరగిన దక్షిణ యిండియా వైశ్యసంఘపు వార్షికోత్సవమున, ఆదిపూడి సోమనాథరావుగారిచే రచియింపబడి వైశ్య బాలురచే జదువబడిన పద్యములు:—

సీ॥ దాతృత్వమునను రాధా కుమారుని బోలి
సౌరున నిందు కుమారుఁ బోలి
దయయందు శుద్ధోదను కుమారుని బోలి
మహితశక్తి మరుత్కుమారుఁ బోలి
ఘన సాహసమున నర్జుని కుమారుని బోలి
మతిని మించు సుతత్కుమారుఁ బోలి
నీతిని దశరథ నృపకుమారుని బోలి
మహిమను గౌరీకుమారుఁ బోలి.
మాట పాటల వాణీకుమారుఁ బోలి
చారుభక్తిని గంగా కుమారుఁ బోలి
వైశ్యకులమున కెంతయు వన్నె తెండు,
మానధనులార వైశ్య కుమారు లార.

సీ॥ వివిధ వస్తువులను వింతగా నిర్మించి
విత్తంబు గడియించి వెలయ వలయు
విత్తంబు గడియించి వెలయుటయే కాదు
ఘన కార్యముల కిచ్చి కాలవలయు
ఘన కార్యముల కిచ్చి కాలుచుండుటయె కాదు
మదిని గర్వము లేక మనఁగవలయు
మదిన గర్వము లేక మనుచునుంటయె కాదు
దైవభక్తిని గల్గి తనరవలయు.
దేవభక్తియు మఱియును దేశభక్తి
గలిగి వర్ధిల్లుచుంటయే కాదు కాదు

సత్యమేవ జయతే

శనివారము, ఆగస్టు ౧౩, ౧౯౨౧.

# ఆత్మీయశక్తి—రామమోహనుడు.

—:ం:—

సమస్త భౌతిక శక్తులను జయింపగలది ఆత్మీయ శక్తి, దాని ముందర జత్తులు, తంత్రములు నిలువ జాలవు, దానిని కదలించుటకు ఏమారణ యంత్రమునకు శక్తి జాలదు, దాని నెదుర్కొని మౌఢ్యము, దౌర్జన్యము తుత్తినియలై పోవును, దానికి జయము తప్పదు, దాని నాశ్రయించిన వారు సర్వశ్రేష్ఠు లగుదురు, అని నేడు మహాత్మా గాంధిగారు ఉపదేశించుటయు, వారి హితవచనములు పలువు రామోదించి యవలంబించుటయు మనము గాంచుచున్నారము. ఆత్మీయ శక్తియొక్క ఆధిక్యత యింకను నెక్కువగ గుర్తింపబడు ననుటకు సూచనలు గాన్పించుచున్నవి. కత్తులతో, కఠారులతో, పోరాడి పోరాడి శాంతి ధామము చేరజాలక యావత్ప్రంచ వాసులు విసుగుజెంది యున్నారు. దౌర్జన్య పద్ధతుల నవలంబించి స్థిరమయిన విజయమున, శాశ్వతమైన సంధిని బడయజాలక పోవుటయె గాక వారు పొందిన ప్రాణ నష్టమునకు, ధన నష్టమునకు మేరయె లేదు. ప్రపంచములో సర్వజాతులకు శాంతిని సౌఖ్యమును సమకూర్పగల సాధనము ఆత్మీయశక్తి యొక్కటియె యని అన్యదేశీయులు సహితము గుర్తించి గాంధిమహాత్ముని శ్లాఘించు చున్నారు.

టికి సుమారు ౧౦౦ సంవత్సరముల క్రిందటనె రామమోహనుడు గుర్తించెను. తన దేశీయులు సర్వవిధముల స్వాతంత్ర్యము సంపాదించి ప్రపంచమునందు తిరిగి తలయెత్తుటకు వారు ఆత్మీయశక్తిని బడయ వలెనని ఆతడు విశ్వసించెను. ఆత్మీయశక్తిని పెంపొందించుటకు ఆతడు చేసిన కృషి యీరోజులలో మన దేశీయులు బాగుగ గమనించి ఆతని సర్వ ప్రయత్నములలో నదియె అగ్రస్థానము వహించుచున్నదని తెలిసికొందురనియు, నేడు ఆత్మీయశక్తి విజృంభించుటను చూచి ఆతని మనోరథము సఫలమగుచున్నదని ఆతని యనుచరులు ఆనందింతురనియు మేము తలంచుచున్నాము.

1828 వ సంవత్సరము ఆగస్టు 20 వ తేదిన రామమోహనుడు బ్రహ్మోపాసనకై ఒక సమావేశము గావించెను. వారి యాధిపత్యమున ఆరోజునుండి యుపాసనా సభలు జరగుచు వచ్చెను. అవి క్రమముగా జరగి వర్ధిల్లుటకు ఒక యుపాసనా మందిరమును తరువాత కట్టించి యిచ్చెను. భారతీయులు ఏయభివృద్ధి గాంచుటకైన ప్రథమమున వారు ఈశ్వరుని త్రికరణశుద్ధిగ నుపాసించి యాత్మబలమును సంపాదింప వలెనని ఆతడు తలపోసెను. దేశములో ఎన్నియొ గుళ్లు ఉన్నవి, ఎంత వైభవముగనో యుత్సవములు జరగుచున్నవి, తెల్లవారి నది మొదలు సాయంకాలమగు వరకు ఏదో కర్మ ప్రతి గృహమున ఆచరింపబడుచునె యున్నది, దేశములో నింతగ మతము ప్రబలియుండగా మతము ఎక్కడ లేనట్లు ఈశ్వరోపాసనకు రామమోహనుడు ప్రయత్నించుట యెందునకు? అని కొందరు ప్రశ్నింపవచ్చును. కర్మకలాపములు, పూజా పురస్కారములు దేశమున పూర్తిగ నున్నవనియె యొప్పుకొనవలెను. విగ్రహములు, శాస్త్రములు పూజింపబడుచున్నవి. గురువులు పూజింపబడుచున్నారు. అనేక సాధనములు పూజనీయము లయినవి. సందేహము లేదు. కాని, ఎందరి మనస్సు ఈశ్వరుని వైపునకు మరలుచున్నదని మనము చూడవలెను. విగ్రహమె దేవతయని, శాస్త్రమె నిర్దుష్టమని, గురువె ఈశ్వరుడని, పూజలు సామాన్యముగ జరగుచున్నవి. సర్వాతీతుడును సర్వశక్తి సంపన్నుడును అగు ఈశ్వరుని ఉపాసించు వారలు

జగదీశ్వరుని కొలువజాలకుందురుటయె. కర్మాడంబరమున మునింగి పరబ్రహ్మమును మరచిన యీ దేశీయులకు రామమోహనుడు ఈశ్వరోపాసనా ప్రధానమును గూర్చి యుద్బోధింప వలసి వచ్చెను. ఆతని ప్రబోధము అనావశ్యకమైనదని యెవ్వరు తలంపకుందురు గాక! నిర్మలమైన యీశ్వరోపాసనను అభ్యసించుటకు ప్రతి భారతీయుడు ప్రయత్నించి ఆత్మబలమును, విశాల దృష్టిని, సమత్వమును బడసి తనయొక్కయు, తన దేశము యొక్కయు అభ్యున్నతికి, కల్యాణమునకు తోడ్పడును గాక!

---

గౌరుగారి వివాహశాసనము:—

డాక్టరు గౌరుగారి వర్ణాంతర వివాహ శాసనము చెన్నపురి శాసన సభవారు చర్చించిరి. ౫౮ గురు అనుకూలముగను ౨౩ గురు ప్రతికూలముగను అభిప్రాయముల నిచ్చిరని తెలుపుటకు సంతసిల్లుచున్నాము.

---

రవీంద్రుని యెడ గౌరవము:—

శ్రీ రవీంద్రనాధ ఠాకూరు గారి షష్ఠిపూర్తి యుత్సవము మహా వైభవముతో ఐరోపాఖండములో జరిగినది. జర్మనులు పరమోత్సాహమును జూపి శాంతినికేతనమునకు కొన్ని గ్రంథములను బహుమానముగా పంపిరి.

---

గొప్పదానము:—

పార్సీవారు రాటనముల యెడ శ్రద్ధ వహింపజేయుటకై ఆరు మాసముల వరకు నెలకు ౫౦౦౦ రూపాయల చొ॥ నొసంగుటకు బెల్లాం వాలాయను పార్సీ ప్రముఖుడు వాగ్దానము చేసెను.

---

# సమాచారము.

ఐర్లాండు, ఈజిప్టు, ఇండియా దేశములకు స్వాతంత్ర్య మొసగుటకు మీ శక్తి వంచన లేక పాటుపడవలసినదని అమెరికా నీగ్రో మహాసభవారు లాయిడ్ జార్జి గారికి తంతివార్త నంపిరి.

నలుబది కోట్ల నీగ్రో ప్రజలు భారతీయుల స్వాతంత్ర్య సిద్ధికి యథాశక్తిని సహాయము చేయుటకు సిద్ధముగా నున్నారని గాంధి మహాత్మునకు కూడ పై సభవారు తంతివార్త నంపిరి.

సహాయ నిరాకరణ కార్యక్రమమునందలి స్వదేశోద్యమము, మద్యపాననిషేధము, అంటరానితనమును తొలగించుట మొదలగు విషయములతో తమకు సానుభూతి గలదని లక్ష్మణపురములో జేరిన మితవాదసభ కధ్యక్షులగు ఏ. పి. సేనుగారు నుడివిరి.

యువరాజుగారి పర్యటనమునకు ముందుగా వారి సైనిక కార్యదర్శిగారు ఆగస్టు ౧౦ వ తేదీని బయలు దేరి సెప్టెంబరు ౨౫ వ తేదీ వరకు

రాయపురము మ్యునిసిపల్ వారు తమ అధీనమునందున్న పాఠశాలలోని విద్యార్థులును, ఉపాధ్యాయులును ఖద్దరు వస్త్రములను గాంధి టోపీలను ధరింపవలసినదని హెచ్చరించిరట.

తంజావూరులో ఈనెల ౨౭ వ తేదీని జరుగబోవు ఖిలాఫతు మహాసభ కధ్యక్షత వహించుటకై మౌలానా మహమ్మదాలీగారు ౧౫ వ తేదీని కలకత్తాలో బయలుదేరి మార్గమధ్యమందు ఆంధ్రదేశములోని ముఖ్య పట్టణములను దర్శింతురట.

ఐర్లాండులో సినుఫీను ఖయిదీలందరు విడుదల చేయబడిరి.

కడపజిల్లాలో ౫ గురు మునసబులను సస్పెండు చేయుటచే 30 మంది మునసబులు రాజీనామా నిచ్చిరట. ౧౦౦ మంది యివ్వనున్నారట. కొందరు కరణములు గూడ రాజీనామా నిచ్చిరి,

---

# బ్రాహ్మసమాజము.

—:-o-:—

## బరంపుర బ్రాహ్మసమాజము.

బరంపురం బ్రాహ్మసమాజం యొక్క ప్రథమ వార్షికోత్సవము శ్రీ కె॥ కల్యాణస్వామి గారి యాజమాన్యము క్రింద జూలై ౨౯, 30 తేదీలు రెండుదినములు జయప్రదముగా జరుపబడినది. తే ౨౯ ది యుదయము ౩ గంటలకు బ్రహ్మోపాసన మందిరమున శ్రీ నాభి జగన్నాధరావు గారి దీక్షావిన సందర్భమున శ్రీ కల్యాణస్వామి గారు ఆచార్యులుగా నుండి బ్రహ్మోపాసన సలిపిరి. సాయంకాలము ౬ గంటలకు బ్రాహ్మసమాజ స్థాపన దిన సందర్భమున శ్రీ రొక్కం బాలకృష్ణరావు గారు ఆచార్యులుగ నుండి ఈశ్వరోపాసన సలిపి „కష్టములు కార్యసాఫల్యతను జెందించును గాన కష్టములు కలిగించు మానవ సోదరులు వందనీయులు" అను విషయమును గూర్చి ధర్మోపదేశము చేసిరి.

తే 30 ది ఆదివారము ప్రాతఃకాలమున ౮-30 గంటలకు ఉపాకీర్తన మందిరము వద్దనుండి బాలకృష్ణరావు గారి ప్రార్థనతో ప్రారంభించి భాపుర మంతయు తిరిగి చివరకు మందిరములో జగన్నాధరావు గారి ప్రార్థనతో ముగించితిమి. పిమ్మట ౩ గంటలకు యల్లాయి సన్నయ్యగారు బ్రహ్మోపాసన సలిపిరి. సాయంకాలము బ్రహ్మమందిరములో బహిరంగసభ జరిపితిమి. అల్పాహార విందు ముగిసిన తరువాత ప్రార్థనతో సభ ప్రారంభించి కార్యదర్శిగారు కార్యనివేదనము చదివిరి. అందులో ముఖ్యాంశములు కొన్ని యిమిడియున్నవి. తరువాత బాలకృష్ణరావు గారు 'ఈశ్వరుని మానుషత్వము' ను గూర్చి వ్యాసము చదివిరి. పిమ్మట సన్నయ్యగారు „బ్రాహ్మమత మన నేమి—బ్రాహ్మమత మన నేది కాదు" అను విషయమును గూర్చి గంభీరోపన్యాసమిచ్చిరి. తదనంతరం అగ్రాసనాధిపతి గారు (కల్యాణస్వామి గారు) (Religion in life) హృదయస్థితమగు మతము కావలెనని బహుభంగుల నుచ్చటించిరి. చివరకు జయగానముతో సభ ముగింపునకు తేబడెను.

## రాజమండ్రి ప్రార్థన సమాజము.

ది ౧౦ ఆగష్టు ౧౯౨౧ తేదీని కీర్తిశేషులైన రావుబహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులుగారి ధర్మపత్నియగు "శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ" గారి పదునొకండవ శ్రార్థ దినమగుటం జేసి, నాటి ఉదయమున ౭ గంటలకు హితకారిణి సమాజము పక్షమున ఆనందాశ్రమములో నొకసభ జరిగెను. శ్రీయుత తల్లాప్రగడ ప్రకాశరాయుడుగారు ఆమె యాత్మశాంతికై ఈశ్వర ప్రార్థన గావించిరి. మ|| రా|| శ్రీ రెబ్బాప్రగడ పాపయ్యగారు, దాసు కొండాచార్యులుగారు రాజ్యలక్ష్మమ్మగారి జీవితమును గూర్చి యుపన్యసించిరి.

అందే వెంకటామయ్య,

కార్యదర్శి.

---

# న్యాయస్థానములు.

——:-c-:——


తెలుపును నలుపని నలుపును తెలుపని తమకు ముట్టిన డబ్బును బట్టి వాక్చాతుర్యముచే రుజువుచేయు మనుష్య సంఘము మనలో నొకటి కలదు. ఈ సంఘమునకు మిగిలిన మానవులందరును బానిసలు. నా పొరుగువానికి నా ఆవును చూచి దానిని తాను సంపాదింపవలయునని ఆశ జనించినతోడనే ఆ ఆవు తనదేనని రుజువుచేయుట కొక న్యాయవాదిని కుదుర్చుకొనును. ఏ మనిషికా మనిషి తాను స్వయముగా చెప్పుకొనుట న్యాయశాస్త్ర విరుద్ధమగుటచే నా హక్కును స్థిరపరచుకొనుటకై నేను మఱియొక న్యాయవాదిని కుదుర్చుకొనవలెను. ఈ విషయములో అసలు హక్కుదారునైన నాకు రెండు యిబ్బందులున్నవి. చిన్ననాటినుండియు అబద్ధములనే నిలువబెట్టుటకు చాల అలవాటు పడియుండి యథార్థమైన విషయమును నిలువబెట్టుట కంత శక్తిలేని నా న్యాయవాది నాపక్షమున వాదించుటకు కొంత అయిష్టముతోను కష్టముతోను పూనుకొనును. రెండవ యిబ్బంది యేమనగా నిజమును నిలువబెట్టుటకు విస్తారము చాకచక్యము అనవసరము గావున న్యాయచర్చకు అనర్థమును తెచ్చిపెట్టుదువని తన సోదర లాయర్లును, జడ్జీలును చివాట్లు పెట్టుదురను భయముచే నా న్యాయవాది అతి జాగ్రత్తతో మెలగవలెను. అందుచే నా ఆవును నేను నాదిగా జేసికొనవలయు ననిన నేను రెండు మార్గముల నవలంబింపవలెను. నా విరోధి యొక్క హక్కు న్యాయము కాదని అర్థము వచ్చేటట్లుగా వాదించుటకై నా విరోధి లాయరుకు కొంచెము ధన మధికముగా నీయవలెను. రెండవమార్గ మేమనగా నాహక్కు న్యాయము కానట్లు కనుపించునట్లు నా న్యాయవాదిచే ప్రయత్నము చేయించవలెను. ఇది జాగ్రత్తగా చేయగలిగినచో న్యాయాధిపతి వీరే జడ్జీలు. వీరు చిరకాలమునుండి అన్యాయమును అసత్యమునే చూచుచు సత్యము నెడల విముఖత్వము వహించిన వారగుటచేత, యెంత సేపును, మోసమును, దౌర్జన్యమును, అప్రమాణమునే ప్రేమింతురు. వీరు తమ వృత్తికి భంగము కలుగజేసికొనుట కిష్టము లేక న్యాయ మే వైపున నున్నదో ఆ వైపుగా తీర్పుచెప్పుటకై యివ్వబూనిన పెద్ద లంచములను తిరస్కరించుటను నేనెరుగుదును.

ఇది వరకు ఒక కోర్టులో యే విధముగా పరిష్కారమైనదో యిప్పుడు కూడ అదే విధముగా పరిష్కారము కావచ్చుననుసూత్రము మఱియొకటి కలదు. కాబట్టి యెక్కడెక్కడ మనుష్యు లేవిధముగా వాదించియుండిరో, యదివరలో నే విధముగా తీర్పులు చెప్పబడినవో వాని నన్నిటిని అతిశ్రద్ధతో రికార్డు చేసికొనుచుందురు. తమరు చెప్పునట్టి ఆ న్యాయాభిప్రాయములను బలపరచుటకై యీరికార్డులను ఆధారములుగా చూపుచుందురు. వానిని బట్టి జడ్జీలు తీర్పు చెప్పుచుందురు. వీరు వాదన చేయుటలో కేసు యొక్క నిజానిజములను తెలియజేయుటకై ప్రయత్నము చేయక కేసునకు సంబంధింపని విషయములపై అతిగంభీరముగ బ్రహ్మాండము బ్రద్దలయ్యేటట్లు వాదింప మొదలు పెట్టుదురు. ఏలాగు ననగా, పై ఆవును గూర్చిన విచారణలో నా ఆవుపై నా ప్రతిపక్షి కేమి హక్కుగలదో చూపుటకు మారుగా, ఆవు యెర్రనిదా, నల్లనిదా, కొమ్ములు పొట్టివా, పొడుగువా, ఆవు మేయు చేను గుండ్రముగానుండునా, చతురముగానుండునా, పాలు యింటిదగ్గర పితికేవారా, పొలములో పితికేవారా, ఆవున కేమేమి రోగములున్నవి, అనేక అసందర్భపు ప్రశ్నల నన్నిటిని వేయుదురు. అవి అయిపోయిన తరువాత యిట్టి విషయము లిదివరకెన్నడైనా జరిగినవా యను విషయములను చింతించి కేసు వాయిదాలు వేసి వేసి యే పదేండ్లకో, యిరువది యేండ్లకో, ముప్పది యేండ్లకో సారాంశములు తెలుపబడును.

ఇదే విధముగా ఈ సంఘమువారికి యితరుల కెవరికిని అర్థము కాని తమ స్వంత వికృతపు భాషకలదు. ఆభాషలోనే వారి చట్టములన్నియు నుండును. ఆభాషవలననే ఆరు తరములనుండి నా పూర్వీకులు అనుభవించుచుండిన భూమి నాదో మూడువందల మైళ్ళ దూరములో నున్న పరాయివానిదో తేల్చుటకు ముప్పది సంవత్సరముల కాలము పట్టునంతగా న్యాయమును, అన్యాయమును, సత్యమును, అసత్యమును కలిపి గందరగోళము చేయుదురు.

ఇక ప్రభుత్వముపై చేసిన నేరములను విచారించుట యింతకంటె సులభమైనది. ఎవరు అధికారములో నున్నారో వారి అభిప్రాయము యీవిషయమున నెట్లుండునో న్యాయాధిపతి ముందుగా తెలిసికొని ఆపైన నేరస్థుని, న్యాయచట్టముల నన్నిటిని భద్రముగ నొక మూల నుంచి, రక్షించుటయో, లేక ఉరితీయుటయో జరిగించును.

# Wrist Watches.



రిష్టు వాచీ, లేక, చేతికి ధరించు గడియారము. మంచిరకము ,,సిలెండరు' వాచీ నిక్కెలు

| | |
|---|---|
| వెండిది 12" సైజు | రు. 6-8-0 |
| డిటో 10" సైజు చిన్నది | 9-0-0 |
| రాత్రులు చీకటిలోక న్పించు ,,రేడియమ్" చేతిగడియారము | రు. 7-8-0 |
| డిటో లీవరు గడియారము 10 కెంపులు గలది | ,, 20-0-0 |
| డిటో 15 కెంపులు కల లీవరు రిష్టు వాచీ | ,, 25-0-0 |

---

## చలువ జోళ్లు.

——($)——

| | |
|---|---|
| నాలుగు అద్దములు గల మబ్బురంగు జోడు | రు. 6-8-0 |
| డిటో. రెండవ రకము | ,, 5-0-0 |
| డిటో. క్లోరోఫిల్ అద్దములు | ,, 7-0-0 |
| ప్రక్కలను ',, పల్కానైటు" బిళ్లలును మబ్బురంగు అద్దములును గల ,,లారెన్సు & మేయో" కంపెనీ వారి "Amulet" | ,, 7-8-0 |

క్యాటలాగులు పంపబడును.

ధలయువారు:—

యం. హెచ్. రావు అండుసన్సు,

కాకినాడ. (అని వ్రాసికోవలెను.)

## కేసరి—పత్రత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టకానంతుట, అకాలబహిష్టి, మైలజాస్తిగాను, తక్కువగానుపోవుట, కసుమురోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమర్మవ్యాధులను కుదుర్చును. 24. ఔ॥ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసన్నిజ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.

---

# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

24. రక్షామృతం:—ఈ చూర్ణము మిక్కిలి అపూర్వమూలికల చేర్చి చేయబడినది, కాఫీ, తేయాకు వీటికి బదులుగా యెల్లప్పుడున్ను వుపయోగించవచ్చును. కాఫీ, తేయాకు వీటికి కల్గిన దుర్గుణములు ఈ రక్షామృతమునకు లేవు. చిన్న బిడ్డలు మొదలు వృద్ధులువరకు వుపయోగపరచవచ్చును. జ్వరం, జన్ని, కలరా, గర్భప్రసవం మొదలగు అసందర్భములలో కూడ పైజెప్పిన చూర్ణమును పాలులో చేర్చియయినా, లేక చేర్చకనైనా సమయానికి తగినట్లు వుపయోగించినయెడల పైజాడ్యమును భ్రాంతి గామాన్పి సంతోషమునిచ్చును. పిత్తవాయువు. క్షయం, అజీర్ణము, తలనొప్పి వీటిని తత్క్షణం పోగొట్టును. రక్తము శుద్ధిపరచి ధాతుపుష్టి కలిగించి సౌఖ్యము కలుగజేయును, పరీక్షకు చదువువారికి, ఉద్యోగమునకు, వకీళ్లకు, ప్లీడర్లకు, అందరికిని, కాఫీ, తేయాకు త్రాగుటకు సమ్మతము లేని వారికి దీన్ని ఆనందముతో పుచ్చుకొనుటయున్ను, మనసుకున్ను, రక్షామృతం రమ్యముగానుండును. 20 రోజులు వుపయోగించుటకు చాలినంత చూర్ణము డబ్బి 1 కి క్రియం అ. 6. వి. పి. ఖర్చులు అ. 8 ప్రత్యేకం. అడ్వాన్సు ముందుగా పంపువారికి వద డబ్బి పార్సలు ఉచితముగా పంపబడును.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మె[illegible]

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రయమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనే వ్రాసుకొనవలయును.

| లోమర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బీతో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేరు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

# అమృతామలక తైలము.

శిరస్సును కండ్లను సర్వదా కాపాడును. అన్నివిధ శిరోరోగములను బోగొట్టును. పార్శ్వనొప్పులను దూరము జేయును. కణత నొప్పులను నిర్మూలము జేయును. పీనసరోగముల రానివ్వదు. మెదడునకు బలము కలుగజేయును. కర్ణరోగములను నశింపజేయును. కండ్లకు చలువజేయును. అపస్మారముల దూరము జేయును. తిలనరములకు బలమునిచ్చును. నేత్రరోగములకు హితము. మూర్ఛలను బోగొట్టును. తలచుండును బోనణచును. వెంట్రుకలను నెరయకుండ జేయును. వెంట్రుకలను పట్టుకుంచవోలె పెంచును. నెరసిన వెంట్రుకలను నలుపుజేయును. యోచన జేయువారికి మిక్కిలి హితకరము. మాడుపోట్లను నిర్మూలము జేయును. విద్యార్థులకు సర్వదా హితము. చర్మరోగులకు మంచిజేయును. తల మంటలను మాన్పును. అధికనిద్రను తగ్గించును. నిద్రలేమిని బోగొట్టును. దీని గుణములు అనుభవజ్ఞులకు దెలుసును.

వెల బుడ్డి 1-కి రు 1-0-0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము. పండిత్ మదరాసు. — ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్లప్ప వీధి, జి. టి. మదరాసు.